క్లుప్తంగా

ప్రత్యేక లోక్‌అదాలత్



ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి వాణి

శృంగవరపుకోట: స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి అధ్యక్షతన శనివారం ప్రత్యేక లోక్‌అధాలత్ నిర్వహించారు. మనోవర్తి కేసులకు సంబంధించి కక్షిదారులను పిలిపించి వారికి రాజీ కోసం అవగాహన కల్పించారు. కుటుంబానికి సంబంధించిన తగాదాలను పరిష్కరించుకోవడం ద్వారా డబ్బులు, కాలం ఆదా చేసుకోవచ్చన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సత్యాజీ, ఏజీపి కేశవరావు, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రామస్వామి

కొత్తవలస: స్థానిక మూడు రోడ్ల జంక్షన్ సమీపంలోని మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మచ్చ రామస్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ ఈఓ సీహెచ్.కన్నబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం



శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్ చంద్రమోహన్

బొండపల్లి: మహిళలు ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందని, అలాగే స్వయం ఉపాధి కోసం వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తోందని ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ జె.చంద్రమోహన్ అన్నారు. మండలంలో ఎంపిక చేసిన మహిళలకు పుట్టగొడుగుల తయారీపై స్థానిక వెలుగు సమాఖ్య సమావేశ మందిరంలో ఈనెల 13న ప్రారంభమైన శిక్షణ కొనసాగుతోంది. శనివారం నిర్వహించిన శిక్షణలో మహిళలకు ఇళ్ల వద్దనే పుట్టగొడుగులు తయారీ, వాటిని ఆన్‌లైన్‌లో విక్రయించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వ్యాపారాలు చేసుకునే వెసులుబాటు ఉందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఎం కె.సులోచనాదేవి తదితరులు పాల్గొన్నారు.


వ్యాక్సినేషన్ పరిశీలన



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న డీఐఓ జగదీష్

జామి: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గర్భిణులు, చిన్నారులకు జామి పీహెచ్‌సీ సిబ్బంది శనివారం నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జ్ డీఐఓ (జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి) జగదీష్ పరిశీలించారు. గర్భిణులు, చిన్నారుల వివరాలు, వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించా రు. చిన్నారులు, గర్భిణులకు శతశాతం టీకాలు వేయాలని చెప్పారు. టీకాలు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వైద్యసిబ్బందికి సూచనలు చేశారు. జామి పీహెచ్‌సీ వైద్యాధికారి వనజ, హెచ్‌ఈ అనిల్‌ప్రేమ్‌కుమార్, హెచ్‌వీ భవాని తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గజపతినగరంలో భూరీసర్వే



గజపతినగరంలో డ్రోన్ సర్వే ప్రారంభిస్తున్న అధికారులు

గజపతినగరం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా గజపతినగరం, పురిటిపెంట మేజర్ పంచాయతీల్లో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ జోగినాయుడు, మండల సర్వేయర్ భవానీ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శనివారం డ్రోన్ సర్వే చేశారు. గజపతినగరం, పురిటిపెంట గ్రామాల్లో అన్ని పురవీధుల్లో సర్వే చేశారు. ఈసందర్భంగా రీసర్వే డీటీ మాట్లాడు తూ ఇప్పటికే చాలా గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తయిందని, గ్రామ సరిహద్దులతో పాటు ప్రభుత్వ భూములకు సరిహద్దులను నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పురిటి పెంట, గజపతి నగరం గ్రామపెద్దలు కరణం ఆది నారాయణ, మంత్రి నర్సింగరావు, కర్రి నానాజీ, పంచాయతీల సెక్రటరీలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం కండి

- జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్



చీపురుపల్లి: జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్

చీపురుపల్లి: జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి ఉగాది నాటికి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్ధిదారులను డిప్యూటీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి కె.రాజ్‌కుమార్ కోరారు. హౌసింగ్ డేలో భాగంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ ఆవరణలోని జి.అగ్రహారం సమీపంలోని జగనన్న లేఅవుట్‌ను శనివారం ఆయన సందర్శించారు. లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లేఅవుట్‌లో ఎంతమందికి పట్టాలు ఇచ్చారు, ఎన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనే అంశాలపై అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్, ఎలక్ట్రికల్, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లేఅవుట్‌లలో విద్యుద్దీకరణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి, రోజూ లేఅవుట్‌ను సందర్శించి త్వరితగతిన నిర్మాణాలు జరిగే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, హౌసింగ్ ఏఈ బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలి

వేపాడ: త్వరతిగతిన గృహనిర్మాణాలు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ లబ్ధిదారులను కోరారు. మండలంలోని బొద్దాం జగనన్న లేఅవుట్‌లో హౌసింగ్ డే కార్యక్ర మం శనివారం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాల విషయంలో సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురా వాలన్నారు. అవసరమైతే ఐకేపీ ద్వారా రుణాలు పొందవచ్చని చెప్పారు. ఉగాది నాడు సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని సూచించారు. ఎంపీడీఓ పట్నాయక్, హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు పాల్గొన్నారు.

వేగవంతం చేయండి

బొండపల్లి: జగనన్న లేఅవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ ఏ.వేదవతి లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ డే లో భాగంగా మండలంలోని ఒంపల్లి, వేంద్రాం గ్రామాల్లోని జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో సమీ క్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక, రాయితీపై సిమెంట్ అందిస్తోందని, నిర్మాణాల దశ ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. హౌసింగ్ ఏఈఈ రమణరాజు, ఏపీఓ కృష్ణవేణి, పంచాయతీ రాజ్ ఏఈఈ కృష్ణమూర్తి, ఒంపల్లి, వేంద్రాం గ్రామాల సర్పంచ్‌లు లండ నారాయణమ్మ, కర్రోతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



శృంగవరపుకోట: ఎస్.కోట లేఅవుట్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సుదర్శన్‌దొర

ఇల్లు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోండి

దత్తిరాజేరు: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తోందని, గ్రామాల్లో ఇంకా ఎవరైనా ఇల్లు కావాలనుకుంటే దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు సూచించారు. హౌసింగ్ డే లో భాగంగా గడసాం గ్రామంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఏఈ శ్రీనివాసరా వుతో కలిసి శనివారం పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు బిల్లులు జమ చేస్తోందని, నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా చేస్తోందని చెప్పారు. ఉపాధి హామీ ఏపీఎం వెంకటప్పలనాయుడు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతేటి వెంకటరమణ గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పథకాన్ని సద్వినియోగించుకోండి

శృంగవరపుకోట: గృహనిర్మాణ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సుదర్శన్ దొర సూచించారు.స్థానిక జగనన్న లేఅవుట్‌లో గృహనిర్మాణశాఖ అధికారులు శనివారం హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకాధికారి సుదర్శన్‌దొర లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. కాలనీలో రోడ్డు వేయాలని, డ్రైన్‌లు, కుళాయిలు ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు కోరారు. హౌసింగ్ డీఈ శ్రీనివాసన్, ఏఈ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

తుది దశ పనులు పూర్తిచేయండి

కొత్తవలస: జగనన్న కాలనీల్లో తుది దశకు వచ్చిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ఉగాది నాటికి సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్ధిదారులకు ఎంపీడీఓ వై.పద్మజ సూచించారు. దేవాడ పంచాయతీ పరిధిలోని జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను అధికారులు శనివారం పరిశీలించారు. రామలింగాపురం, తుమ్మికాపల్లి సర్పంచ్‌లు నెక్కలి గౌరినాయుడు, విరోతి కొండలరావు, హౌసింగ్ ఏఈ రామ్‌ప్రసాద్, ఉపాధిహామీ ఏపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



దత్తిరాజేరు: లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు



వేపాడ: బొద్దాంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ



బొండపల్లి: ఒంపల్లిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ వేదవతి



కొత్తవలస: దేవాడ లేవుట్‌లో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

పౌష్టికాహారంతో రక్తహీనతకు చెక్



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి సింహాద్రినాయుడు

కొత్తవలస: కౌమార బాలికలు, గర్భిణులు రక్తహీనతకు గురికాకుండా విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని వియ్యంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి బి.సింహాద్రినాయుడు సూచించారు. వియ్యంపేట పీహెచ్‌సీ పరిధి వీరభద్రపురం గ్రామంలో 'సఖి' కార్యక్రమంపై శనివారం అవగాహన కల్పించారు. కౌమార బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ గోవిందరాజులు,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేముడు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుపల్లిలో 'ఫ్యామిలీ డాక్టర్'



రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రుజూన్సీ

బొండపల్లి: మండలంలోని గిట్టుపల్లి గ్రామంలో దేవుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి జె.రుజూన్సీ ఆధ్వర్యంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన శిబిరంలో ఓపీ (అవుట్ పేషెంట్) సేవలందించారు. అనంతరం గృహసందర్శన చేసి గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు వైద్య సేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఏఎన్‌ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాంగణ నియామకాల్లో 21 మంది ఎంపిక



విద్యార్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఈ-ఇన్‌ఫ్రాటెక్ సిస్టమ్స్ కంపెనీ హెచ్‌ఆర్

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలోని అవంతీ సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఢిల్లీకి చెందిన ఈ-ఇన్‌ఫ్రాటెక్ సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 21 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అవంతి విద్యాసంస్థలకు చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ సీఎస్‌ఈ, ఈసీఈ విభాగాల విద్యార్థులు 172 మంది ఈ క్యాంపస్ డ్రైవ్‌కు హాజరయ్యారు. వీరికి ముందుగా కంపెనీ సీనియర్ హెచ్‌ఆర్ గౌరవ్ ఆధ్వర్యంలో రాతపరీక్ష నిర్వహించారు.అనంతరం ఇంటర్వ్యూలు చేసి 21 మందిని ఎంపిక చేసి ఉద్యోగ నియామక ఆర్డర్లు అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువాజయప్రసాద్ మాట్లాడుతూ ఈ-ఇన్‌ఫ్రాటెక్ సిస్టమ్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీకి చెందిన బ్రాంచ్‌లు ఢిల్లీ, ముంబయి, పూణే, బెంగుళూరు వంటి నగరాల్లో ఉన్నాయని చెప్పారు. ఎంపికైన విద్యార్థులు అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తారని, వీరి సామర్థ్యాన్ని అనుసరించి వార్షిక వేతనం రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, కళాశాల ఏఓ జి.అనిల్‌కుమార్, ప్లేస్మెంట్ అధికారి టి.శ్రీనివాసరావు,ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

క్వారీల నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ



క్వారీ నిర్వహణకు అభ్యంతరం తెలుపుతున్న అప్పన్నదొరపాలెం గ్రామ గిరిజనులు

కొత్తవలస: మండలంలోని రెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని అప్పన్నదొరపాలెంలో క్వారీ నిర్వహణకు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆధ్వర్యంలో శనివారం ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. గ్రామానికి సమీపంలో సర్వే నంబర్ 1–8పీలో 7.02 హెక్టార్లలో క్వార్ట్జ్, గ్రావెల్ తవ్వకాల నిమిత్తం 20 ఏళ్లకు అనుమతులు కోరుతూ రాకీ మినరల్స్ మేనేజింగ్ పార్టనర్ దట్ల భీమరాజు దరఖాస్తు చేసుకున్నారు. క్వారీ నిర్వహణకు గ్రామానికి చెందిన గిరిజనులు అభ్యంతరం తెలిపారు. క్వారీకి ఎట్టి పరిస్థితిలోను అనుమతులు మంజూరు చేయవద్దని అధికారులను గిరిజనులు కోరారు. ఉప సర్పంచ్,సుంకరి అక్కయ్య, ఎంపీటీసీ ఉగ్గిన గురుజీ, గ్రామ యువకులు మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న క్వారీల వల్ల జీడి తోటలు నాశనమై జీవనోపాధులు పూర్తిగా దెబ్బతిన్నాయని వాపోయారు.అలాగే కొండపైనుంచి వచ్చే ఊటలు పూర్తిగా ఇంకిపోయి పంటలు పోతున్నాయని, క్వారీలకు వెళ్లే భారీ వాహనాలతో రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు. క్వారీకి అనుమతులు ఇస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.


పెదరావుపల్లిలో..

పెదరావుపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్–1లో 12 హెక్టార్లలో బిల్డింగ్ స్టోన్స్, గ్రావెల్ క్వారీ లీజు పునరుద్ధరనకు డీఆర్‌ఓ ఎం.గణపతిరావు ఆధ్వర్యంలో పెదరావుపల్లిలో శనివారం ప్రజాభిప్రాయసేకరణ చేశారు. క్వారీ నిర్వహణకు ప్రజల నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. రోడ్లు బాగు చేయాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, జిల్లా పొల్యూషన్ ఈఈ టి.సుదర్శన్, మైనింగ్ ఏడీ ఎస్.మల్లేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ హర్షవర్ధిని, ఆర్‌ఐ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరి



చీపురుపల్లి: వాహన చోదకులు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సన్యాసినాయుడు



గజపతినగరం: అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ గంగరాజు

చీపురుపల్లి: ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఎస్‌ఐ ఏ.సన్యాసినాయుడు సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని మూడు రోడ్ల జంక్షన్‌లో వాహన చోదకులు, ప్రయాణికులకు రహదారి భద్రతపై శనివారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న 32 మందికి ఈ ఛలానాల ద్వారా అపరాధ రుసుం విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక మరణాలు హెల్మెట్ ధరించకపోవడం ద్వారానే జరుగుతున్నాయని, ప్రమాదాల సమయాల్లో హెల్మెట్ ప్రాణాలకు రక్షణ కల్పిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

అవగాహన ర్యాలీ

గజపతినగరం: ద్విచక్రవాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని స్థానిక ఎస్‌ఐ గంగరాజు తెలిపారు. హెల్మెట్ ధరిద్దాం..ప్రాణాలను కాపాడుకుందాం నినాదంతో మండల కేంద్రంలో శనివారం బైక్‌లతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు.

నవధాన్యాల సాగుతో భూసారం

వేపాడ: నవధాన్యాల సాగుతో భూసారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ రామలక్ష్మి, ఐసీఆర్పీ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బానాది గ్రామంలో నవధాన్యాల సాగుపై రైతులకు శనివారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ వరి సాగు చేయాలనుకునే పొలాల్లో రైతులు తమ వద్ద ఉన్న మినుములు,పెసలు,నువ్వులు,కందులు విత్తనాలతో పాటు కూరగాయ విత్తనాలు, జీలుగు తదితర పచ్చిరొట్ట విత్తనాలను ఎకరానికి 10 నుండి 12 కిలోలు చల్లాలని సూచించారు. 45 రోజులకు చేను ఏపుగా పెరుగుతుందని, దాన్ని భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని చెప్పారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

రోజంతా వర్షం...



ఎస్.కోటలో కురుస్తున్న వర్షం

శృంగవరపుకోట: అకాల వర్షంతో ఎస్.కోట తడిసి ముద్దయ్యింది. నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాల్లో శనివారం వర్షం కురిసింది. ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై ఉన్నా, మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారింది. మేఘాలు కమ్ముకుని చిటపట జల్లులు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత వర్షం జోరందుకుని సాయంత్రం6:30 గంటల వరకూ కురిసింది. చెరకు పంటకు, వేసవి దుక్కులకు ఈ వర్షం అనుకూలమని రైతులు చెబుతున్నారు.

గజపతినగరం , దత్తిరాజేరు మండలాల్లో ...

గజపతినగరం/ దత్తిరాజేరు: గజపతినగరం , దత్తిరాజేరు మండలాల్లో శనివారం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది.పత్తి,కూరగాయ పంటలకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న కోతలను రానున్న మరో రెండు రోజులు వాయిదా వేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

గ్రామాభివృద్ధికి అడ్డుపడడం తగదు



సర్పంచ్ తీరుపై నిరసన తెలుపుతున్న మహిళలు,యువత

లక్కవరపుకోట: గ్రామాభివృద్ధికి సర్పంచ్ ముందుకు రాకపోగా, అభివృద్ధి పనులు చేసేందుకు ముందుకు వస్తున్నవారికి అడ్డుతగలడం తగదని మార్లాపల్లి గ్రామస్తులు ఆరోపించారు. తమ గ్రామంలో అభివృద్ధి పనులు సాగే విధంగా చూడాలని కోరుతూ ఎంపీడీఓ కె.రూపేష్‌కు గ్రామస్తు లు శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో కొద్ది కాలంగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. సమస్యను గ్రామానికి చెందిన కొంతమంది యువకులు,మహిళా సంఘాల ప్రతినిధులు ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లారని, సమస్య పరిష్కారానికి ఆయన మండల పరిషత్ సాధారణ నిధుల నుంచి వీధి కుళాయిలు ఏర్పాటుకు రూ.1.30 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈ నిధులతో గ్రామానికి చెందిన శ్రీ ఆజంనేయ మహిళా పొదుపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోగాడ రమణమ్మ,గోగాడ అర్జుణమ్మ పనులను ప్రారంభించగా, సర్పంచ్ తన అనుచరులతో కలిసి అడ్డుకుంటున్నారని వాపోయా రు. సర్పంచ్ అయి ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయకుపోగా, చేస్తున్నవారికి అడ్డుపడడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. నిధులు వెనక్కి వెళ్లిపోక ముందే పనులు పూర్తియేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను కోరామని చెప్పారు. పలువురు యువకులు,మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన



టీబీపై అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

శృంగవరపుకోట: క్షయ వ్యాధినివారణ వారోత్సవాల్లో భాగంగా కొట్టాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ధర్మవరం, కొట్టాం గ్రామాల్లో వైద్యాధికారులు లావణ్య, హారిక నేతృత్వంలో క్షయపై శనివారం అవగాహన కల్పించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం వంటి లక్షణా లు ఉంటే దగ్గరలో పీహెచ్‌సీల్లో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని సకాలంలో గుర్తించడం, త్వరగా వైద్యం చేయించుకోవడం వల్ల వ్యాధి బారి నుంచి బయటపడొచ్చన్నారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నెలకు రూ.500 నగదు, ఉచితంగా మందులు అందిస్తోందని చెప్పారు.

పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలి



పరీక్షా కేంద్రం వద్ద సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్‌ఐ సన్యాసినాయుడు

చీపురుపల్లి: ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఎస్‌ఐ ఏ.సన్యాసినాయుడు సూచించారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీనివాసా, గాయత్రీ కళాశాలల్లోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఆయా కేంద్రాల వద్ద ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. గుర్తింపు కార్డులు లేని, అనధికార వ్యక్తులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని చెప్పారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం



కొత్తవలస: దెందేరులో ప్రకృతి విధానంలో చోడిపంట సాగుపై అవగాహన కల్పిస్తున్న సబల సంస్థ ప్రతినిధులు

గంట్యాడ: చిరుధాన్యాలను రోజూ ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో పొదుపు సంఘాల మహిళలకు చిరుధాన్యాలతో కలిగే ప్రయోజనాలు, వాటితో తయారు చేసే ఆహార ఉత్పత్తులపై శనివారం అవగాహన కల్పించారు. చిరుధాన్యాలకు, వాటితో తయారు చేసే బిస్కెట్స్, మిక్సర్ తదితర ఆహార పదార్థాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ఏపీఎం శైలేష్, సీసీ చిన్నంనాయుడు, అచ్చంనాయుడు, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

దత్తిరాజేరు: అంతర్జాతీయ చిరుధాన్యాల మహోత్సవంలో భాగంగా చిరుధాన్యాల ఆవశ్యకతపై వెలుగు ఏపీఎం అచ్యుతరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో చిరుధాన్యాలను సాగు చేయాలని రైతులకు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని చెప్పారు. వెలుగు సిబ్బంది,బుక్ కీపర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన

కొత్తవలస: చిరుధాన్యాల సాగు, వాటి వినియోగంపై వైఎస్సార్ క్రాంతి పదం ఏపీఎం ఎ.వెంకటరమణ ఆధ్వర్యంలో గొల్లలపాలెం గ్రామంలో మహిళలకు శనివారం అవగాహన కల్పించారు. చిరుధాన్యాల విత్తనాల సేకరణ, శుద్ధి చేసుకునే విధానాన్ని వివరించారు. అలాగే దెందేరు గ్రామంలో సబల సంస్థ ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వెలుగు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



గంట్యాడ: మాట్లాడుతున్న ఏపీఎం శ్రీనివాస్



దత్తిరాజేరు: ర్యాలీ నిర్వహిస్తున్న వెలుగు సిబ్బంది



కొత్తవలస: గొల్లలపాలెంలో చిరుధాన్యాల విత్తనాల ఎంపికపై అవగాహన కల్పిస్తున్న వెలుగు సిబ్బంది